

నరసరావుపేటలో నిలిచిపోయిన శీతల గిడ్డంగి

- గుంటూరు జేసీ పర్సన్ ఇన్‌చార్జిగా నియామకం
- మిర్చియార్డు, జీడీసీసీబీ, జీడీసీఎంఎస్ పదవుల భర్తీలో జాప్యం
- నియామకాలపై మరికొన్ని నెలలు పట్టే అవకాశం ఉందని సంకేతాలు









ఇంకా ఇన్‌చార్జి పాలనలోనే

గుంటూరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలో కీలకమైన నామినేటెడ్ పదవుల భర్తీలో జాప్యం జరుగుతున్నది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదో నెల సమీపిస్తున్నా ఇంకా ముఖ్యమైన పదవులు భర్తీ చేయకపోవడంపై టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల్లో కొంత నిరాశ నెలకొన్నది. ఇదే సమయంలో ఆయా పోస్టులకు పర్సన్ ఇన్‌చార్జిలను నియమిస్తుండటంతో భర్తీ చేయడానికి మరికొన్ని నెలల సమయం పట్టే అవకాశం ఉందన్న విషయాన్ని చెప్పకనే చెప్పినట్లు అవుతున్నది. నామినేటెడ్ పదవుల్లో టీడీపీకి 80 శాతం, బీజేపీ, జనసేన కలిపి 20 శాతం పంపిణీ చేస్తామని సీఎం చంద్రబాబునాయుడు చెప్పారు. ఆ మేరకు కసరత్తు జరిపి ఒక నిర్ణయానికి వచ్చేసరికి కొత్త సంవత్సరం వస్తుందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. నామినేటెడ్ పదవుల్లో అత్యంత ప్రాధాన్యం కలిగినది గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ(మిర్చియార్డు) చైర్మన్ పదవి. ఏటా రూ.2 వేల కోట్ల వరకు టర్నోవర్ కలిగి ఉన్న మిర్చియార్డు చైర్మన్‌తో పాటు పాలకవర్గంలో ఇతర పదవులకు కూడా ఎక్కువమంది ఆశిస్తుంటారు. ఇదేరీతిన గుంటూరు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు(జీడీసీసీబీ) చైర్మన్ పదవి. ఈ పదవికి నామినేట్ అయితే బ్యాంకు రుణాల రూపంలో ఎంతోమందికి సాయం చేయొచ్చు. అలానే జీడీసీఎంఎస్ చైర్మన్ పదవి. రైతులు పండించిన ఉత్పత్తుల కొనుగోళ్ల విషయంలో చైర్మన్, పాలకవర్గం సహాయ పడొచ్చు. ఈ ముగ్గురికి జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉంటుంది. అలానే జిల్లా సమీక్ష మండలి సమావేశానికి కూడా హాజరై సమస్యలను ప్రస్తావించొచ్చు. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల కోసం శ్రమించిన పలువురు నాయకులు ఆయా పదవులు ఆశిస్తున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేల వద్దకు వెళ్లి తమ అభ్యర్థిత్వాలను బలపరుస్తూ సిఫార్సు లేఖలు తీసుకుని పార్టీ హైకమాండ్‌కు నివేదిస్తున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఈ మూడు కీలక పదవులపై ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. దీంతో పరిపాలన కుంటుపడకుండా ఉండేందుకు గుంటూరు జాయింట్ కలెక్టర్ అమిలినేని భార్గవతేజని పర్సన్ ఇన్‌చార్జిగా నియమించింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటే కనీసం మరో మూడు నెలల పాటు అయినా ఆయా పదవుల భర్తీ జరగకపోవచ్చన్న అభిప్రాయం మూడు పార్టీల శ్రేణుల్లో వ్యక్తమౌతున్నది. నామినేటెడ్ చైర్మన్‌లు ఉంటే పనులు చేయించుకోవడానికి సులభతరంగా ఉంటుం దని, అదే ఐఏఎస్ అధికారి వద్ద ఆ పరిస్థితి ఉండదన్న అభిప్రాయాన్ని చెబుతున్నాయి.

- రౌడీషీటర్ కోసం కానిస్టేబుల్ బరితెగింపు
- చనిపోయిన వైసీపీ నేత డెత్ సర్టిఫికెట్ రౌడీషీటర్‌కు కేటాయింపు
- ఎస్ఐ సంతకం ఫోర్జరీ చేసి కోర్టుకు పత్రాల సమర్పించిన వైనం
- పోలీసు శాఖ, న్యాయ వ్యవస్థను తప్పుదారి పట్టించినా చర్యలపై మీనమేషాలు



బతికుండగానే చంపేశాడు



గుంటూరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కరుడుగట్టిన రౌడీషీటర్‌ను పోలీసులే చంపేశారు. చంపడం అంటే ఇక్కడ ప్రాణం తీయడం కాదు.. ప్రాణం పోయడం. రౌడీషీటర్‌పై కోర్టులో ఉన్న కేసులను తీయించడం కోసం ఏకంగా కోర్టు కానిస్టేబుల్ బరితెగించాడు. పోలీస్ శాఖలో తీవ్ర కలకలం రేపుతున్న ఈ ఘటనకు సంబంధించి ఆలస్యంగా వెలుగు చూసిన వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరుకు చెందిన పాదర్తి రమేష్, మధు సోదరులు. గతంలో వీరు రౌడీషీటర్ నల్లపాటి శివయ్యకు ప్రధాన అనుచరులుగా ఉండేవారు. కారసాని హత్యానంతరం శివయ్యకు పాదర్తి సోదరులకు మధ్య మనస్పర్థలు వచ్చాయి. నరసరావుపేట పరిధిలోని చిన్నకాకాని వద్ద పాదర్తి మదును, మరొకరిని నల్లపాటి శివయ్య, ఆయన అనుచరులు హత్య చేశారు. శివయ్య అనుచరులకు పాదర్తి రమేష్‌కు మధ్య ఆధిపత్యపోరు సాగింది. ఈ నేపథ్యంలో శివయ్య అనుచరులను చంపిన కేసులో రమేష్ నిందితుడిగా ఉన్నాడు. పాదర్తి రమేష్‌పై రెండు హత్యలు, అనేక హత్యాయత్నాలు, పలు దాడులు,

(మిగతా 8వ పేజీలో..)

వ్యవ.. సాయం లోపించిన మార్కెట్ యార్డులు. రైతుల నుంచి సెస్సు వసూలు చేస్తూ సేవలు విస్మరించిన కమిటీలు. యార్డుల ద్వారా అన్నదాతలకు అందాల్సిన పథకాలన్నీ రద్దు.. ఇదీ ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని వ్యవసాయ మార్కెట్‌యార్డుల పరిస్థితి. రైతుల కోసం ఏర్పడిన.. రైతుల సేవలో నిమగ్నమవ్వాల్సిన వ్యవసాయ మార్కెట్ యార్డులు అలంకారప్రాయంగా మిగిలాయి. వైసీపీ ఐదేళ్ల పాలనలో మార్కెట్ యార్డులు అలంకారప్రాయంగానే మిగిలాయి. గతంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతూ వస్తున్న రైతుబంధు పథకం రద్దైంది. రైతులకు లబ్ధి చేకూర్చే ఈ-మార్కెటింగ్ విధానాన్ని ఆపేశారు. పొలాలకు లింకురోడ్ల నిర్మాణాలు, ఉచిత పశు వైద్య శిబిరాలు, గోదాముల నిర్మాణాలు శూన్యంగా మారాయి.

సేవలు.. శూన్యం

- అలంకారప్రాయంగా మార్కెట్ యార్డులు
- సెస్సు వసూళ్లపై శ్రద్ధ.. విస్మరించిన సంక్షేమం
- కమిటీల ఖాతాలకు ఏటా రూ.కోట్లలో ఆదాయం
- యార్డుల ద్వారా అన్నదాతలకు అందాల్సిన పథకాలన్నీ రద్దు
- కూటమి ప్రభుత్వంలో యార్డుల పాలకవర్గాల నియామకాల్లో జాప్యం
- మళ్లీ మార్కెట్ యార్డులకు పూర్వవైభవం రావాలని కోరుతున్న రైతులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

రైతులు మోసపోకుండా.. ఉత్పత్తుల విక్రయాల్లో నష్టపోకుండా.. అన్నదాతలకు అండగా.. రైతుల కోసం ఏర్పడిన వ్యవసాయ మార్కెట్ యార్డులు అలంకారప్రాయంగా మారాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 24 వ్యవసాయ మార్కెట్ యార్డుల పరిధిలో లక్షల మంది రైతులున్నారు. అయితే ఒక్క యార్డు పరిధిలో.. ఒక్క రైతుకు కూడా ఐదేళ్లుగా ఒక్క ప్రయోజనం కూడా అందలేదు. మార్కెట్ యార్డులు అన్నదాతలకు సేవలు అందించడంలేదు. వ్యయసాయ దిగుబడులపై ఒక శాతం సెస్సు(పన్ను)ను ముక్కుపిండి వసూలు చేసే మార్కెట్‌కమిటీలు వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయి. ఏటా రూ.కోట్లలో ఆదాయం కమిటీల ఖాతాల్లో చేరుతున్నా ఆ నిధులను వారికోసం ఖర్చు చేయడంలేదు. అన్నదాతలకు మార్కెట్‌యార్డుల ద్వారా అందించాల్సిన పథకాలను కూడా ఎత్తేశారు. మార్కెట్ యార్డుల కమిటీల నుంచి రైతులకు ఏ ఒక్క ప్రయోజనం కూడా కలగడం లేదు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థలు నాశనమైనట్లే మార్కెట్‌యార్డుల పరిస్థితి కూడా మారిందని రైతులు వాపోతున్నారు. గత ప్రభుత్వాల హయాంలో మార్కెట్ యార్డుల ద్వారా రైతులకు అప్పటికే అందే సేవలను కొనసాగిస్తూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేవన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో కొత్తగా సేవలు మాట దేవుడెరుగు అప్పటి వరకు కొనసాగిన పథకాలు, కార్యక్రమాలను కూడా రద్దుచేసిందని రైతులు మండిపడుతున్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశాల్లో తీర్మానాలు చేయడమే తప్ప పనులు మాత్రం జరగలేదు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఐదో నెల సమీపిస్తోంది. అయినా ఉమ్మడి గుంటూరు జిల్లాలో వ్యవసాయ మార్కెట్ యార్డుల పాలక వర్గాలు భర్తీకి నోచుకోక కమిటీలు ఖాళీగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక యార్డు కమిటీలను రద్దు చేశారే కానీ కొత్త కమిటీల నియమాకం చేపట్టలేదు.

● దోపిడీకి గురవుతున్న రైతులు


రైతులకు విస్తృతమైన సేవలు అందించేందుకు ఏర్పాటైన మార్కెట్ యార్డు లు వారి ప్రయోజనాలను విస్తరిస్తున్నాయన్న విమర్శలు న్నాయి. మార్కెట్‌లో వ్యవసాయ ఉత్పత్తుల ధరలు ప్రతి రోజు యార్డులు ప్రకటించాల్సి ఉంది. ముఖ్యంగా కూరగాయల ధరలు మార్కెట్లలో కూడా ప్రకటించాలి. రైతుకు ఇవ్వాల్సిన ధర అమలు అయ్యేలా యార్డులు కృషి చేయాల్సి ఉంది. కనీసం ధరల పట్టికను కూడా యార్డులు నిర్వహించడలేదని రైతులు వాపోతున్నారు. దీని వలన తాము దోపిడీకి గురౌతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

● కూటమి ప్రభుత్వంలో మహర్దశ పట్టేనా



కూటమి ప్రభుత్వంలో యార్డులకు మహర్దశ పడుతుందని, తమకు సేవలు అందుతాయని అన్నదాతలు ఆశిస్తున్నారు. రైతు బంధు.. పశువైద్య శిబిరాలు.. పొలాలకు లింకు రోడ్లు.. గోదాములు.. శీతల గిడ్డంగులు నిర్మాణాలు.. మళ్లీ ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. మార్కెట్ యార్డులకు పాలకవర్గాలను వెంటనే నియమించి పాలనను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కృషి చేయాలని రైతులు కోరుకుంటున్నారు.

● అటకెక్కిన రైతుబంధు



ఐదేళ్లుగా అన్నదాతలకు రైతు బంధు పథకం అక్కరకు రాలేదు. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు బహిరంగ మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేని పక్షంలో వాటిని యార్డుల్లో కుదవ పెట్టుకుని రుణాలు ఇవ్వాలి. పంట విలువలో 80 శాతం వరకు రుణంగా ఇచ్చే అవకాశం ఉంది. ధర వచ్చాక ఆయా ఉత్పత్తులను విక్రయించి రుణాలను తిరిగి తీర్చుకునే వెసులుబాటును కమిటీలు కల్పించాలి. అయితే ఈ పథకం ఐదేళ్ల వైసీపీ పాలనలో అమలు కాలేదు. దీంతో వ్యవసాయ ఉత్పత్తులను ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకుని దోపిడీకి గురవుతున్నారు.

● అనుబంధ రహదారులేవి



వ్యవసాయ ఉత్పత్తులను కల్లాలకు, ఇళ్లకు తరలించుకునేందుకు వీలుగా పొలాలకు లింకు రహదారులను మార్కెట్ యార్డులే నిర్మించాలి. గతంలో ఒక్కో కమిటీ పరిధిలో 30 శాతం నిధులు ఇందుకు కేటాయించేవి. ఒక్కో యార్డు పరిధిలోని ప్రాధాన్యం మేరకు ఏడాదికి 10నుంచి 15 రహదారులు వేసేవారు. రైతుల అభిప్రాయాలు తీసుకుని అవసరమైన మేరకు ప్రాధాన్యం ఇచ్చేవారు. గత ఐదేళ్లలో ఒక్క రహదారి నిర్మాణం కూడా జరగలేదు. అసలు రైతుల కోసం ప్రతిపాదనలు కూడా లేవు.

● వైద్య శిబిరాలు ఎత్తేశారు



రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగా ఉండే పాడి సంపద అభివృద్ధికి గత ప్రభుత్వాల హయాంలో మార్కెట్ కమిటీలు పెద్ద పీట వేసేవి. యార్డుల పరిధిలో ఏడాదికి నాలుగు పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసే వారు. వ్యాధులతో బాధపడుతున్న పశువులకు ఒకే చోటకు చేర్చి సంపూర్ణ వైద్యం అందించి ఉచితంగా మందులను కూడా ఇచ్చేవారు. ఒక్కో శిబిరానికి రూ.10 నుంచి రూ.20 వేలు వరకు ఖర్చు చేసేవారు. అయితే ఐదేళ్లుగా పశు వైద్య శిబిరాల నిర్వహణ లేదు. అయితే ఆయా నిధులు ఏమయ్యాయో తెలియని పరిస్థితి. పాడి పశువులకు చికిత్స కోసం రైతులు సొంతంతగా ఖర్చు చేసుకోవాల్సి వస్తోంది.

● గోదాముల నిర్మాణాలు నై..



మార్కెట్ కమిటీల నిధులతో వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ చేసుకునేందుకు గోదాములు, శీతల గిడ్డంగులు నిర్మించాలి. ఐదేళ్లలో ఒక్కటి కూడా నిర్మించలేదు. దీని వల్ల మార్కెట్ కమిటీలకు ఆదాయం పోతోంది. మరోవైపు రైతులు వ్యవసాయ ఉత్పత్తులను ప్రైవేటు శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసుకుని రుసుములు చెల్లించుకుంటున్నారు. దీని వల్ల పంట అమ్మిన మొత్తాల్లో సగం వరకు నిల్వకే ఖర్చవుతోంది. రైతులు దళారుల వలలో పడకుండా ఈ-మార్కెటింగ్ విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. ఆన్‌లైన్‌లో కొనుగోళ్ల జరపాలని నిర్ణయం తీసుకుంది. ఈ విధానం కూడా పక్కాగా అమలు కావడంలేదు. ప్రతి మార్కెటింగ్ కమిటీ కొనుగోలు కేంద్రంగా మారాలని ప్రతిపాదించారు. అయితే ఆ ప్రకారం ఎక్కడా ఉత్పత్తుల కొనుగోళ్ల జరగలేదు.

యువజన చాంపియన్.. హిందూ కళాశాల

8





ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వేదికగా మూడు రోజులుగా జరుగుతున్న అంతర్ కళాశాలల యువజనోత్సవాలు శనివారంతో ముగిశాయి. యువజనోత్సవాల ఓవరాల్ చాంపియన్‌గా గుంటూరులోని హిందూ కళాశాల, రన్నరప్‌గా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల సొంతం చేసుకున్నాయి. విజేతలకు సినీహీరో సోహైల్, బిగ్‌బాస్ ఫేమ్ శ్రీసత్యలు బహుమతులు అందజేసి విద్యార్థులతో సందడి చేశారు.





ఎఫెక్ట్ రేపటి నుంచి సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

6

పాఠశాలలకు పూర్వవైభవం

- జీవో నం.117 రద్దు నిర్ణయంపై ఉపాధ్యాయుల హర్షం
- ప్రపంచ బ్యాంక్ నిధుల కోసమే జీవో అంటూ ఆరోపణ
- అప్పట్లో ఉమ్మడి జిల్లాలో 80వేల మంది ప్రైవేటు బాట

గుంటూరు(విద్య), అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): విద్యా రంగంలో సంస్కరణల పేరుతో నాటి వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో న.117తో ఉమ్మడి జిల్లాలో ప్రాథమిక విద్య కళను కోల్పోయింది. రెండేళ్ల వ్యవధిలో ఉమ్మడి జిల్లాలో దాదాపు 80 వేల మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాల నుంచి ప్రైవేటు బాట పట్టారు. తాజా ఎన్‌డీఏ ప్రభుత్వం ఈ జీవోను వచ్చే విద్యా సంవత్సరం నుంచి రద్దు

(మిగతా 6వ పేజీలో..)



రేపటి నుంచి సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గుంటూరు సిటీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): పత్తి రైతులకు శుభవార్త. ఈ నెల 28 నుంచి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు కేంద్రాలను తెరవనుంది. శనివారం 'ఆంధ్రజ్యోతి' గుంటూరు జిల్లా సంచికలో ప్రచురితమైన 'గిట్టుబాటు గగనం' కథనానికి విజయవాడ రీజియన్ మార్కెటింగ్ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు స్పందించారు. గుంటూరు మార్కెటింగ్ కార్యాలయంలో ఆరు జిల్లాలకు చెందిన వ్యవసాయ, మార్కెటింగ్, సీసీఐ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్, ఏలూరు, ప్రకాశం, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పత్తి మద్దతు ధర పొడుగు పింజ, నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా క్వింటాకు రూ.7521గా ప్రకటించారని తెలిపారు. పత్తి కొనుగోలు కేంద్రాలను వివిధ మార్కెట్ యార్డులు, జిన్నింగ్ మిల్లుల్లో ఏర్పాటు చేశామని తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



సమావేశంలో మాట్లాడుతున్న జేడీ కాకుమాను శ్రీనివాసరావు, ఏడీ రాజబాబు

టోకెన్ పొందిన తర్వాత మాత్రమే..

రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రానికి పత్తిని అమ్మకానికి తెచ్చుకునే ముందే ఆధార్, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకుని దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకొని టోకెన్ పొందాలని, ఆ తర్వాత మాత్రమే పత్తిని మార్కెట్ యార్డుకు లేదా జిన్నింగ్ మిల్లులకు తెచ్చుకోవాలని సూచించారు. రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్లు ప్రక్రియ సోమవారం (ఈ నెల 28వ తేదీ) నుంచి ప్రారంభంకానున్నది. తేమ శాతం 8, అంతకంటే తక్కువ నుంచి 12 వరకు మాత్రమే ఉండాలి. 8 నుంచి 12 శాతం వరకు పెరిగిన ప్రతి ఒక్క శాతానికి మద్దతు ధరలో ఒక శాతం తగ్గిస్తారు. రైతులు వాడుకలో ఉన్న వారి బ్యాంక్ ఖాతాలను, ఆధార్ నంబర్లతో అనుసంధానం చేసుకోవాలి. అటువంటి ఖాతాలకు మాత్రమే నేరుగా నగదు చెల్లింపులు జరుగుతాయి. సమావేశంలో మార్కెటింగ్ గుంటూరు ఏడీ బి.రాజబాబు పాల్గొన్నారు.

ఐదు సీసీఐ కేంద్రాలు ఏర్పాటు

గుంటూరు జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లులను పత్తి కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేసినట్లు జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ తెలిపారు. గుంటూరు మార్కెట్ యార్డు పరిధిలో 2, (కోటేశ్వరా కాటన్ ట్రేడింగ్ కంపెనీ, అంకిరెడ్డిపాలెం, శ్రీసోమేశ్వర ట్రేడింగ్ కంపెనీ, పుల్లడిగుంట), తాడికొండ పరిధిలో 1 (శివ సాయి టీఎంసీ, కోయవారిపాలెం), ఫిరంగిపురం పరిధిలో 1 (శ్రీవిజయ వేంకటేశ్వర కాటన్ మిల్స్, మేడికొండూరు), ప్రత్తిపాడు పరిధిలో 1(శ్రీసాయి ట్రేడర్స్, ప్రత్తిపాడు) జిన్నింగ్ మిల్లులను గుర్తించి పత్తి కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేసినట్లు శనివారం వెల్లడించారు. రైతులు మధ్యవర్తులు, దళారుల వద్దకు వెళ్లకుండా నాణ్యమైన పత్తిని నోటిఫై చేసిన జిన్నింగ్ మిల్లుల్లో కనీస మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు.

కొద్దిపాటి జాగ్రత్తలతో ఆనంద దీపావళి

● జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాసరెడ్డి



గుంటూరు సిటీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): దీపావళిని సంతోషంగా జరుపుకునేందుకు ప్రజలు సన్నద్ధం అవుతున్నారు. జిల్లాలో శనివారం నుంచి దీపావళి మందుల అమ్మకాలకు సంబంధించి లైసెన్స్‌లు పొందే ప్రక్రియ ప్రారంభం అయింది. ఈ నేపథ్యంలో దీపావళి స్టాల్స్ ఏర్పాటు చేసే వ్యాపారులు, పండగను నిర్వహించే ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలపై జిల్లా అగ్నిమాపక అధికారి ముక్కు శ్రీనివాసరెడ్డితో ఆంధ్రజ్యోతి ఫటాఫట్.

ఫటా ఫట్

దీపావళి మందులు విక్రయించే వ్యాపారులకు లైసెన్సు ఎవరిస్తారు?

డీఎఫ్‌వో: వ్యాపారి స్టాల్ ఏ ప్రదేశంలో పెడుతున్నారు. అక్కడ ప్రజల నివాసాలు, వ్యాపార సముదాయాలు తదితర విషయాలను సంపూర్ణంగా పరిశీలించి మేము నిరభ్యంతర సర్టిఫికెట్ ఇస్తాం. ఆ తర్వాత ఆర్డీవో లైసెన్స్ మంజూరు చేస్తారు.

ఎంతమంది లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారు?

డీఎఫ్‌వో: ఎంతమంది అనేది ఇప్పుడే చెప్పలేము. కానీ ప్రతి ఏటా జిల్లా వ్యాప్తంగా సుమారు 100 మంది తాత్కాలిక లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకుంటారు. ఇప్పుడు లైసెన్సు పొందిన వాళ్లు ఈ నెల 28,29,30,31 తేదీల్లో మాత్రమే మందులు విక్రయించాలి.

విక్రయించే వాళ్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి?

డీఎఫ్‌వో: స్టాల్స్ ఏర్పాటు చేసేటప్పుడు తగలబడే స్వభావం లేని మెటీరియల్‌తో షాపులు నిర్మించుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో షాపు ఉండేలా చూసుకోవాలి. షాపుకి, షాపుకి మధ్య 3 మీటర్ల దూరం ఉండాలి. పెట్రోల్ బంకుకు 15 మీటర్ల దూరంలో స్టాల్స్ పెట్టుకోవాలి. స్టాల్స్ ఉన్న ప్రదేశంలో పొగతాగటం నిషేధం. ప్రతి షాపు వద్ద రెండు బక్కెట్లలో నీళ్లు, రెండు బక్కెట్లలో ఇసుక ఉంచుకోవాలి.

ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి?


డీఎఫ్‌వో: పండగ జరుపుకునే సందర్భంలో కాటన్ దుస్తులు ధరించాలి. దీపావళి మందులు ఎట్టిపరిస్థితుల్లోనూ కిచెన్‌లో, మూసివున్న గదుల్లో పెట్టకూడదు. పిల్లలు మందులు కాల్చేటప్పుడు తప్పనిసరిగా పెద్దవాళ్లు పక్కనే ఉండాలి. గ్రామాల్లో పూరిగుడిసెలు, గడ్డివాముల దగ్గర మందులు కాల్చకూడదు.

దీపావళి పండగ ఆనందభరితం కావాలంటే?

డీఎఫ్‌వో: దీపావళి పండగ ప్రతి ఇంటిలోనూ కొత్త వెలుగులు నింపాలంటే కొద్దిపాటి మెలకువలు పాటించాలి. మన అజాగ్రత్త మరొకరికి శాపంగా మారకూడదు. చిన్న నిర్లక్ష్యం పెను ప్రమాదానికి దారితీస్తుంది. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి వెలుగుల పండుగను జరుపుకోవాలి.

వేడుకలకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృతి

రెంటచింతల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): గురజాలలో బంధువుల ఇంట నిర్వహించే వేడుకలకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం జరిగింది. సేకరించిన వివరాల మేరకు.. రెంటచింతలకు చెందిన చిరుమామిళ్ల లింగయ్య (57) శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో తన ద్విచక్రవాహనంపై గురజాలకు బయలుదేరాడు. దారిలో రహదారి మరమ్మతుల నిమిత్తం మట్టి కుప్పగా పోయడంతో వాహనం దానిపైకి ఎక్కి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలైన లింగయ్యను తొలుత గురజాల, పిడుగురాళ్ల ఆస్పత్రులకు తరలించి చికిత్స చేయించారు. పరిస్థితి విషమించడంతో చివరకు గుంటూరుకు తరలించి ఆపరేషన్ చేసిన తరువాత శనివారం మృతి చెందాడు. మృతుడికి భార్య సుజాత, ఇద్దరు సంతానం ఉన్నారు.



ఉద్యోగావకాశాలు

➾ Housekeeping, Nursing and D.Pharma Staff for Hospital Call / Whatsapp Resumes to 9492190108.
AJG-203528

➾ "The Guntur Supermart" 3/4 అశోక్‌నగర్, గుంటూరు-2 నందు పనిచేయుటకు Boys / Girls కావలెను. Qual : 10 th Pass / Fail. సంప్ర॥ 6302825341.
AJG-203263

➾ గుంటూరు ఆఫీసు నందు DTP చేయుటకు అనుభవం కలిగిన యువతీ, యువకులు కావలెను. సంప్రదించండి సెల్ : 9295404487.
MG-205

➾ అమరావతి రోడ్‌లో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సీనియర్ మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. Ph.No: 94932 41199
AJG-203446

➾ తెనాలిలోని ప్రముఖ స్కూలు నందు మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్, సోషల్ సబ్జెక్టులలో బోధించుటకు 6th to 9th క్లాస్ వరకు టీచర్స్ కావలెను. సెల్ : 9247283428.
AJG-203563

➾ Tata Steel Door & Windows గుంటూరు జిల్లా నందు మార్కెటింగ్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 2 సం॥ల అనుభవం. సంప్ర॥ 91009 94692.
AAA-9390

BUSINESS

➾ ప్రముఖ MNC కంపెనీకి Cameras Distribution చేయుటకు dealers కావలెను. ఆకర్షణీయమైన ధరలో లభించును. అధిక మొత్తంలో లాభాలు సంపాదించుటకు ఉత్సాహమయిన డీలర్స్ కావలెను. Cont: 6309624219, 9989592151
AJH-0977

SERVICES

➾ ఖాళీ స్థలాలపై లోన్స్/హోమ్ లోన్స్/ప్రోపర్టీ లోన్స్/బిజినెస్ లోన్స్/పర్సనల్ లోన్స్/ టేకోవర్ లోన్స్ – 20 సం. వరకు చేయబడును. సిబిల్ అవసరం లేదు. సంప్ర: 73968 33074.
AJB -4479

అమ్మకము

➾ School Furniture for Sale !! Iron benches with wooden desks, play items for children for Sale. Contact Ph : 7075679884.
AJG-203530

➾ గుంటూరు షాప్ ఎంప్లాయిస్ కాలనీ, మెయిన్ రోడ్డు బస్టాండ్ దగ్గరలో పడమర 22 1/2 అడుగులు, దక్షిణం : 30 అడుగులు కొలతలు కార్నర్ స్థలం 76 1/2 గజములు స్థలం అమ్మకానికి కలదు. సంప్రదించండి ఫోన్ : 9441033069.
AJG-203531

➾ తిరుపతి జిల్లా ఓజిలి మండలం ఆర్మేనుపాడు గ్రామంలో 133 ఎకరముల పండ్లతోట అమ్మకమునకు కలదు. సంప్ర: 94401 83778
AJN-193083

రియల్ ఎస్టేట్

➾ అమరావతి రాజధానికి దగ్గరలో తాడికొండ, పొన్నెకల్లులో అతితక్కువ ధరల్లో ఓపెన్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. సంప్ర॥ సెల్ : 8498986677.
AJG-203196

➾ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా, మరెక్కడైన ఉ॥కొ॥ జనచైతన్య మా ప్రత్యేకత. సంప్ర॥ 73823 96677.
AJG-981

స్థలం అమ్మకము

➾ గుంటూరు, RTC కాలని మెయిన్ రోడ్డు, భాష్యం స్కూలు ఎదురు 60 అడుగుల రోడ్డు ఉత్తరం ఫేసింగ్ కమర్షియల్ 225 చ॥గ॥ స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర॥ 94417 17250.
AJG-203180

➾ బాపట్ల జిల్లా మేదరమెట్ల దగ్గర దైవాలరావూరు గ్రామంలో వ్యవసాయ భూమి 7 ఎకరాలు అమ్మబడును. సంప్ర: 9989157441 / 9908862323
AJH-002644

PLOT FOR SALE

➾ గుంటూరు నుండి 17 కి.మీ.ల దూరంలో నరసరావుపేట రూట్, తారు రోడ్డు అనుకొని కార్నర్ బిట్ 725 గజాల స్థలం ప్రైమ్ లోకేషన్‌లో కలదు. గజం : 6500/-. సంప్ర॥ 90323 80696.
AJG-203558

➾ ఇన్నర్‌రింగ్ రోడ్డు, గుంటూరులోని సాయి సూర్య వెంచర్, జనచైతన్య హౌసింగ్ సొసైటీలో 233 చదరపు రెసిడెన్షియల్ ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర॥ 63094 05550, 94901 36051
AJG-203556

➾ గుంటూరు, JKC కాలేజ్ రోడ్, Orion Hotel దగ్గర 146 చ॥గ॥ (33' X 39' పొ) కొలతలు, తుర్పు ఫేస్, మున్సిపల్ వాటర్ గల స్థలం అమ్మబడును. గజం @ 70,000/- (Negotiable) డైరెక్ట్ ఓనర్. సంప్ర॥ 9348771888.
AJG-203260

➾ ద 113 స్థలం అమ్మబడును. 29*38. ఆత్మకూరు డబులు రోడ్డుకి రెండవ బిట్ ఇతర వివరాలు ఫోన్ నంబర్: 9885430160
AJH-0972

ఇల్లు అమ్మకము

➾ గుంటూరు సిటీ, నవభారత్ నగర్ 3వ లైన్ లైబ్రరీ ఎదురు, సౌత్ వెస్ట్ కార్నర్, వెస్ట్ ఫేసింగ్ 453 చ.గ.లలో 3BHK Independent House అమ్మకానికి కలదు. Ph. 9515861795.
AJG-203514

➾ గుంటూరు బ్రాడీపేట 2/21లో 52 లక్షలకే 65 గజాల G+1 ఇల్లు 4 రోడ్ల జంక్షన్‌లో బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. ✆ 93810 60509, 95153 85664.
AJB -194319

ఇల్లు అమ్మకం

➾ 30X55, 184 గజములు, ఉత్తరం ఫేస్, 2 బిల్డింగ్‌లు కల్గిన స్థలం, అమ్మకానికి కలదు. (హాస్పిటల్, స్కూల్, హాస్టల్‌కి అనుకూలం) ప్రస్తుతం 5 కాపురాలు నివాసం ఉన్నారు. గుంటూరు, కొత్తపేట శివాలయం ఎదురు వీధి, 12-14-7, రాఘవేంద్ర హాస్పిటల్ దగ్గర, సంప్ర॥ 99855 11611.
AJG-191843

FLAT FOR SALE

➾ గుంటూరు, చంద్రమౌళినగర్, 7/3 నందు గల స్వాతి అవెన్యూలో 2 బెడ్ రూం, ఫ్లాట్ నెం. 402 (1050 S.Ft West Face) అమ్మకమునకు కలదు. సంప్ర॥ 93915 40788.
AJG-203523

➾ ప్రీమియం 2BHK 1024 Sft, తూర్పు ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్ 15 ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. రేరా అప్రూవ్డ్ ప్రాజెక్టు XXX సబ్బుల కంపెనీ వెనుక, గోరంట్ల, గుంటూరు. సెల్ :+91 94935 85777
AJG-203401

➾ Brand New 2600 Sft 3BHK Luxury Flat (1 Flat per floor) 1st Floor for Sale with all amenities in Sai Baba Road, Kalyani Road, Guntur. Only Serious Buyers, Contact : 9059999222.
RK-1819

➾ గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు భగత్‌సింగ్ బొమ్మ దగ్గరలో రెడీ టూ అక్యుపై 3BHK - 2300 Sft. డ్యూప్లెక్స్, 2BHK - 1150 Sft. ఫుల్లీ ఫినిష్, లగ్జరీ ఫ్లాట్ అమ్మకం. సంప్ర॥ 9490960449.
AA-973

➾ గుంటూరు, కొరిటెపాడు సాయిబాబా రోడ్ 4వ లైన్‌లో శ్రీభార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 1150 2BHK & 1660, 3BHK ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు అక్యూపై. సంప్ర॥ 7989456509, 9542757575.
AAA-9389

➾ గుంటూరు, విద్యానగర్ 3/10వ లైన్‌లో శ్రీభార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 2800 చ॥అ॥ల 3BHK ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు అక్యూపై. సంప్ర॥ 7989456509, 9542757575.
AAA-9388

➾ తాడేపల్లి పాతూరు రోడ్డులో YSR బొమ్మ సెంటర్ దగ్గర, తూర్పు, పడమర ఫేసింగ్‌తో, గృహ ప్రవేశమునకు సిద్ధముగా 3 BHK లగ్జరీ ప్రీమియం ఫ్లాట్స్ (4272 sft.,) 2 కార్ల పార్కింగ్, అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. USD : 135 చ.గ ✆ 92464 95388
AJB - 298

➾ పర్ణిక నివాస్, ఇన్నర్ రింగ్ రోడ్, రైల్వే గేటు దగ్గర, అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 42 లక్షలకే. సంప్ర॥ 9848110543, 8885566086
AJV-4141

అద్దెకు

➾ Boyapalem Village, Edlapadu (M), Guntur (D), Near Supriya Spinning Mill, 1/2 Acre Land Constructed with 8 Rooms Plus on Office Room, For Offices / Godowns / Commercial Purposes. Contact Ph: 7075679884.
AJG-203529

➾ గుంటూరు సిటీలోని కాకాని రోడ్డులో (RTC కాలనీ), షాపు ఎంప్లాయిస్ కాలనీ 7వ అడ్డరోడ్ ఫ్లాట్ నెంబర్ 84లో సింగిల్ బెడ్ రూమ్ Veg. వారికి అద్దెకు కలదు. సంప్ర॥ 7842222293.
AJG-203511

➾ తెనాలి గాంధిచౌక్ R.R. ఫర్నిచర్ బిల్డింగ్ 600 చ॥అడుగులు గల 3 అంతస్థుల బిల్డింగ్ అద్దెకు కలదు. సంప్ర॥ సెల్ : 9966029044.
AJG-203033

➾ గుంటూరు, సిటీలోని పట్నం బజారు TMB బ్యాంకు ఎదురు RMK కాంప్లెక్స్‌లో తూర్పు ఫేస్ పెద్ద షాపు గోడౌన్, ఆఫీసులకు అద్దెకు కలదు. సంప్ర॥ 99895 92958, 9885789117.
AJG-203509

➾ గేదెల ఫారం, తెనాలి దగ్గర కఠెవరం నుండి కోపల్లె వెళ్ళు రోడ్డు ప్రక్కన ఎ॥ 1.25 మెరక పొలం చుట్టు ఫెన్సింగ్, 2 పెద్ద షెడ్లు, బోరు, 24 గం॥ కరెంటుతో ఉన్నది గేదెలు, కోళ్ళు, గొర్రెలు, కుందేళ్ళు పెంపకానికి అద్దెకు కలదు. సంప్ర॥ 98667 32178.
AJG-203557

➾ Detergent Powder Manufacturing Plant is available for lease with fully equipped with auto pouch packing of 100 grams to 1 kg. capacity of the plant 20 mt /day. Basic raw materials available near by the location. Cont.: 8712298444
AJV-204567

కమర్షియల్

➾ గుంటూరు, అరండల్‌పేట 4/4 శివాలయం సెంటర్ 500 SFt కలిగిన షాపు ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9059999222.
RK-1820

బిల్డింగ్ డిమాలిష్

➾ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 97032 90782, 9700442419
AA-983

చెదల నివారణ

➾ చెదపురుగుల, బొద్దింకల నివారణ 5 సం॥ గ్యారంటీ. AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నం బజారు, గుంటూరు. ఫోన్ : 8978672824, 9848131213
AA-982

లీకేజీ సమస్యలా?

➾ బాత్ రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్ వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజీపైనైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892
AJG-203517

EDUCATION

➾ లాంగ్ టర్మ్ కోచింగ్ ఫర్ EAPCET-2025 (AP&TS), అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. శ్రీ దివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. సెల్ : 73967 55801.
NAM-262

➾ ఓపెన్ 10th, ఇంటర్ మరియు B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA లకు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. సెల్ : 73967 55801.
NAM-227

➾ B.Tech/Degree/Diploma ఇప్పుడు మీరు మీ డిగ్రీని ఆమోదిత విశ్వవిద్యాలయాలలో క్రెడిట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో పూర్తి చేయవచ్చును. ఆమోదిత సంస్థ – ప్రభుత్వ ఉద్యోగాలకు వర్తించును. సంప్ర॥ 8330964279.
AJW-199039

పోయినవి

➾ తోట వెంకటరావమ్మ W/o. సోమరౌతు వెంకటేశ్వరరావు, గుంటూరు టౌన్, అమరావతి రోడ్డు, గోరంట్ల, ఆర్.పి.ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నెంబర్ యస్ 101కి చెందిన ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. F9223852 పాత ఇంటి నుంచి కొత్త ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికిన వారు పై అడ్రస్‌కి తెలియజేయగలరు. Cont : 9666620017.
AJG-203527

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

పాఠశాలలకు మళ్లీ పూర్వవైభవం

(5పేజీ తరువాయి)

చేస్తామని ప్రకటించడంతో అటు ఉపాధ్యాయుల్లో, ఇటు తల్లిదండ్రుల్లో హర్షాతిరేకం వ్యక్తం అవుతోంది.

వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు..

ఉమ్మడి జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 2,773 వరకు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి వరకు చదివే విద్యార్థులు 3.56 లక్షలు మంది ఉన్నారు. ఆయా విద్యార్థుల్లో అత్యధిక మంది పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన వారే. వైసీపీ ప్రభుత్వం జీవో నం.117 ద్వారా ప్రాథమిక పాఠశాలల్లోని 3, 4, 5 తరగతుల్ని యూపీ, ఉన్నత పాఠశాలల్లో విలీనం చేశారు. దీంతో దాదాపు 2 లక్షల మందికిపైగా విద్యార్థులు ఉన్నత పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో అనేక మంది విద్యార్థులు ఉన్నత పాఠశాలల్లో చేరకుండా ప్రైవేటు బాట పట్టారు. ఈ విషయం గురించి ఎన్నిసార్లు వైసీపీ ప్రభుత్వం దృష్టికి ఉపాధ్యాయ సంఘాలు తీసుకెళ్లినా స్పందించలేదు. ప్రపంచ బ్యాంకు ఇచ్చే రుణం కోసం ఇలా ప్రాథమిక పాఠశాలల్ని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసినట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు.

విద్యకు తీవ్ర విఘాతం

ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నం.117 వలన ప్రాథమిక పాఠశాలలు దాదాపు నిర్వీర్యం అయ్యే పరిస్థితి నెలకొంది. నాడు నేడు పథకం ద్వారా అనేక పాఠశాలల్లో అదనపు తరగతి గదులు నిర్మించారు. తీరా విద్యార్థులు పాఠశాలల్లో చేరే సమయంలో 3,4,5 తరగతుల్ని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేశారు. ఒకే కుటుంబంలో ప్రాథమిక విద్యను అభ్యసించే ఇద్దరు విద్యార్థుల్లో ఒకరు ప్రాథమిక పాఠశాలలో 1 లేదా 2 తరగతుల్లో ఉండగా, కొంతమంది ఉన్నత పాఠశాలల్లో విలీనం అయిన 3,4,5 తరగతుల్లో చేరాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి కుటుంబాల్లో అనేక మంది ప్రభుత్వ స్కూల్స్‌లో పిల్లల్ని మాన్పించి ప్రైవేటు పాఠశాలల్లో చేరిపించారు. అనేక ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం తొలుత అమ్మఒడి డబ్బులు చెల్లిస్తేచాలంటూ అడ్మిషన్ ఇచ్చిన తరువాత యథావిధిగా ఫీజులు వసూలు చేయడం ప్రారంభించారు. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల కోసం భారీ సంఖ్యలో ఉపాధ్యాయుల్ని సర్దుబాటు చేశారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు 400 ప్రాథమిక పాఠశాలల్లో తీవ్ర స్థాయిలో ఉపాధ్యాయుల కొరత నెలకొంది.

ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం



ఎన్డీఏ ప్రభుత్వం జీవో నం.117 రద్దుకు చర్యలు తీసుకోవడం హర్షణీయం. ప్రాథమిక పాఠశాలల్లో 3,4,5, తరగతులు ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యం అయ్యే పరిస్థితి నెలకొంది. ఊరి బడికి ఉరి పేరుతో ఉపాధ్యాయ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టినా నాటి ప్రభుత్వం స్పందించలేదు. కేవలం నిధుల కోసమే జీవో తీసుకువచ్చారు. ప్రాథమిక స్థాయిలో 1 నుంచి 5 తరగతులు ఒకే చోట ఉండాలి.

- పి.ప్రేమ్‌కుమార్, యూటీఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు

వీవీఐటీకి భారత బ్లాక్ చెయిన్ అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డు



అవార్డు అందుకుంటున్న డాక్టర్ కళావతి

పెదకాకాని, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): న్యూఢిల్లీలోని అఖిల భారత సాంకేతిక విద్యా మండలి కార్యాలయంలో నిర్వహించిన భారత్ బ్లాక్ చెయిన్ యాత్ర గ్రాండ్ ఫినాలే 2024 కార్యక్రమంలో వీవీఐటీ కళాశాల ఆంధ్రప్రదేశ్ నుంచి అకడమిక్ ఎక్సలెన్స్ 2024 పురస్కారాన్ని అందుకున్నట్లు కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ శనివారం తెలిపారు. భారతదేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన విద్యావేత్తలు, విధాన రూపకర్తలు హాజరైన ఈ కార్యక్రమంలో ఏఐసీటీఈ చైర్మన్ ప్రొఫెసర్ టి.జి సీతారాం, ఏఐసీటీఈ చీఫ్ కోర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్, నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరమ్ చైర్మన్ ప్రొఫెసర్ అనీల్ సహస్రబుధే, బ్లాక్ చెయిన్ యాత్ర కన్వీనర్ ఒరుగంటి అరవింద్ చేతుల మీదుగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఆళ్ల కళావతి ఈ పురస్కారం అందుకున్నట్లు తెలిపారు. భారతదేశంలో బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఆవిష్కరణలను, నిపుణులను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించిన విద్యాలయాలకు ఈ పురస్కారం అందించారని తెలిపారు. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ పై పరిశోధనలు, విద్య ప్రతిభ కనబరచి గణనీయమైన అభివృద్ధికి సహకరించినందుకుగానూ వీవీఐటీ కళాశాలకు ఈ పురస్కారం దక్కిందని వివరించారు.

ప్రమాదవశాత్తూ ఇద్దరు మహిళలు మృతి



మహిళల మృతదేహాల వద్ద వివరాలు సేకరిస్తున్న పోలీసులు

బొల్లాపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తూ ఇంకుడు గుంతలో పడి ఇద్దరు మహిళలు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. బొల్లాపల్లి గ్రామంలో విజయవాడకు చెందిన కొందరు గ్రామ శివారుకు రెండు కిలోమీటర్ల దూరంలో 80 ఎకరాల పొలంలో శ్రీగంధం మొక్కలు సాగు చేస్తున్నారు. దీనిలో భాగంగా పనుల నిమిత్తం ఆర్నెల్లు క్రితం ఒరిస్సా రాష్ట్రం నుంచి 38 మంది పొలాల్లో పని చేయటానికి ఇక్కడకు వచ్చారు. వీరు మూడు నెలల నుంచి శ్రీగంధం మొక్కల పొలాల్లో పని చేస్తున్నారు. అయితే శ్రీగంధం పొలంలో 80 ఎకరాల తోటకు నీటి కోసం మూడు ఎకరాల విస్తీర్ణంలో పంపు సెట్టు ఏర్పాటు చేశారు. దాని పక్కనే సుమారు ఏడు అడుగుల లోతుతో ఇంకుడు గుంతను ఏర్పాటు చేశారు. ఇక్కడే మహిళలు బట్టలు ఉతకటం, స్నానం చేయటం వంటివి చేస్తుంటారు. అలాగే రోజు వారిలో భాగంగా గురువారం ఉదయం మున్నంగి ఉమ(16), మేలక జున్ను(17) ముఖం కడుక్కొని స్నానం చేసేందుకు ఇంకుడు గుంత వద్దకు వెళ్లారు. ప్రమాదవశాత్తూ వారు ఇంకుడు గుంతలో పడి మృతి చెందారు. పక్కనే ఉన్న స్థానిక మహిళ ఇది గమనించి స్థానికులకు తెలియ జేయగా వారు వచ్చి ఇద్దరిని బయటకు తీశారు. అప్పటికే వారు మరణించారు. ఈ విషయాన్ని బొల్లాపల్లి పోలీసులకు గ్రామస్తులు తెలిపారు. సంఘటనా స్థలానికి నరసరావుపేట డీఎస్పీ కె.నాగేశ్వరరావు, రూరల్ సీఐ బి.ప్రభాకరరావు, ఎస్ఐ ఎ. బాలకృష్ణ వచ్చారు. వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వారి బంధువులకు అప్పగించారు.

సాంకేతిక పరిజ్ఞానంతో నియంత్రించవచ్చు

● విజ్ఞాన్‌లో ఘనంగా వాతావరణ మార్పులపై సదస్సు



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ పీవీ ప్రకాశరావు

గుంటూరు(విద్య), అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వాతావరణ మార్పులను సమర్థవంతంగా నియంత్రించవచ్చునని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సంయుక్త కార్యదర్శి డాక్టర్ పీవీ ప్రసాదరావు అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ లా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రసాదరావు మాట్లాడుతూ చట్టబద్ధ చర్యలు సాంకేతిక పరిష్కారాలకు సరైన మార్గం అన్నారు. దేశంలో జాతీయ వాతావరణ మార్పుల కార్యచరణ ప్రణాళిక ప్రకారం పరిరక్షణ చట్టాలు, పర్యావరణ చట్టాలు, పర్యావరణ మార్గదర్శకాలు, శాస్త్రీయ పరిశోధనల్ని ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు సొలిసిటర్ రమేష్ బి.విశ్వనాథ్ మాట్లాడుతూ క్లీన్ ఎనర్జీ టెక్నాలజీ, స్మార్ట్ అగ్రికల్చరల్, కార్బన్ కాప్చర్ టెక్నాలజీ వంటి సాంకేతికతలు వాతావరణానికి అనుకూలంగా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో వీసీ ఆచార్య పి.నాగభూషణ్, వివిధ విభాగాల డీన్లు పాల్గొన్నారు.

క్రీడాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుకుందాం



జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శాప్ చైర్మన్ రవినాయుడు, మాణిక్యరావు

తెనాలి రూరల్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): క్రీడాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుకుందామని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. శనివారం తెనాలిలోని ఇండోర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 68వ రాష్ట్రస్థాయి అండర్-14 హ్యాండ్‌బాల్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రవినాయుడు, లిడ్‌కాప్ చైర్మన్ పిల్లిమాణిక్యాలరావు హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం సభలో రవినాయుడు మాట్లాడారు. పిల్లి మాణిక్యాలరావు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటమిని సమానంగా తీసుకోవాలన్నారు. ఉపవిద్యాశాఖాధికారిణి శాంతకుమారి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి నరసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎమ్మీవో లక్ష్మీనారాయణ, జయంతి బాబు, జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఎం.రవి, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ గౌరవాధ్యక్షుడు బి.కరిముల్లారావు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు వినయ్ కుమార్ పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	128, 138,148
చికెన్ విత్ స్కిన్	240.00
చికెన్ స్కిన్ లెస్	250.00

పల్నాడు వార్తలు

మాచర్ల • గురజాల • సత్తెనపల్లి • పెదకూరపాడు


ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న న్యాయాధికారులు

వసతి గృహాల్లో న్యాయాధికారుల తనిఖీ

సత్తెనపల్లి, రాజుపాలెం, అక్టోబరు26: పట్టణంలోని ఎస్సీ, బీసీ వసతిగృహాలను సివిల్ జడ్జి సీహెచ్ నాగ వెంకట శ్రీనివాసరావు, మరో న్యాయాధికారి తౌషిత్ హుస్సేన్‌లు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లోని పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థినుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనతరం వారితో కలిసి భోజనం చేసి ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు.వారితో పాటు న్యాయవాది బీఎల్ లక్ష్మీ కోటేశ్వరరావు, పారా లీగల్ వలంటీర్ సుభాని ఉన్నారు.


పిడుగురాళ్లలో టీడీపీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్న ఎమ్మెల్యే యరపతినేని


గర్నెపూడిలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా

ఉద్యమంలా సభ్యత్వ నమోదు

- ఆయా నియోజకవర్గాల్లో పాల్గొన్న కూటమి ఎమ్మెల్యేలు యరపతినేని, జూలకంటి, కన్నా, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి
- గ్రామ గ్రామాన పండుగలా కార్యక్రమం

పిడుగురాళ్ల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు శనివారం లాంఛనంగా ప్రారంభించారు.

పిడుగురాళ్లపట్టణంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రూ.లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపు సైనికులందరు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమంగా ముందుకు తీసుకువెళ్లాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో కుప్పం తర్వాత రెండో స్థానంలో గురజాల నియోజకవర్గమే రావాలని, అందుకు టీడీపీ శ్రేణులంతా చురుకుగా పని చేయాలన్నారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ.. టీడీపీ సభ్యత్వం పొందటం మనందరి హక్కు అని, సభ్యత్వ నమోదుతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. డాక్టర్ వున్నం నాగమల్లికార్జునరావు, యరపతినేని నిఖిల్, గండికోట వెంకటేశ్వర్లు, పిల్లి చెన్నారావు రూ.లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. కార్యక్రమంలో పాండురంగ శ్రీను, బాబావలి, కొమ్మినేని రామచంద్రరావు, దియ్యా రామకృష్ణ, కనిగిరి శ్రీను, వున్నం సురేష్, ఎల్వీఆర్ పాల్గొన్నారు.

కారంపూడి (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఒప్పిచర్లలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని పలువురికి టీడీపీ సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా మన్ననలు పొందుతుందన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ పార్టీ ఎన్నో ప్రయోజనాలను కల్పిస్తుందన్నారు. నియోజకవర్గంలో రికార్డుస్థాయిలో సభ్యత్వాలను నమోదు చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో ఒప్పిచర్ల సర్పంచ్ పుష్పలత, శివరాం, పుల్లయ్య, అంజయ్య ఉన్నం లక్ష్మీనారాయణ, కూటమి నేతలు పాల్గొన్నారు.

సత్తెనపల్లి(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద మక్కెనలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కోమటినేని శ్రీనివాసరావు అధ్యక్షతన సభ నిర్వహించారు. సభలో ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉన్నా లేకున్నా కార్యకర్తలు ఎప్పుడూ పార్టీని అంటి పట్టుకొని ఉంటారని, వారి కుటుంబాలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ముందుగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఆళ్ళ అమరేశ్వరరావు, నేతలు ఆళ్ళ సాంబయ్య, మక్కపాటి రామచంద్రరావు, వెంకటకోటయ్య, శ్రీనివాసరావు తదతరులు పాల్గొన్నారు.

మండలంలోని గర్నెపూడి గ్రామంలో ఎమ్మెల్యే కన్నా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగాఆయన రూ.లక్ష చెల్లించి టీడీపీ శాశ్వత సభ్యత్వాన్ని స్వీకరించారు. పెదమక్కెన గ్రామం లోనూ ఎమ్మెల్యే కన్నా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు బత్తుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెదకూరపాడు (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో టీడీపీ మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును టీడీపీ జిల్లా అధ్యక్షులు, పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ప్రారంభించారు. టీడీపీ పెదకూరపాడుకు గ్రామ అధ్యక్షుడు చెన్నుపాటి బుల్లిబాబు రూ. లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వాన్ని పొందారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామగోపాలరావు, గల్లా బాబూరావు, భాష్యం ఆంజనేయులు, మద్దినేని వెంకట నరసింహారావు, వడ్లమూడి అప్పారావు, సాగర్, ఏటుకూరి బ్రహ్మయ్య, షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ అజ్మల్లా, షేక్ హోటల్ రఫీ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ టీడీపీ శాశ్వత సభ్యతాన్ని తీసుకున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గం లోని బెల్లంకొండ, అచ్చంపేట, క్రోసూరు, అమరావతి ప్రాంతాల్లోనూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.


ఒప్పిచర్లలో సభ్యత్వాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



పెదకూరపాడులో సభ్యత్వాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి

బెల్లంకొండ ఎస్ఐగా ప్రవీణ్

బెల్లంకొండ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): బెల్లంకొండ ఎస్ఐగా డీ ప్రవీణ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన ఎస్ఐ రాజ సీఐడీకి బదిలీ కావటంతో మంగళగిరిలో ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రవీణ్ బదిలీపై బెల్లంకొండకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేయించాలి

ముప్పాళ్ళ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్ట భద్రులైన ప్రతి ఒక్కరి చేత ఓటు హక్కు కోసం దరఖాస్తు చేయించాలని మండల టీడీపీ అధ్యక్షుడు బత్తులనాగేశ్వరరావు అన్నారు. శనివారం ముప్పాళ్ళ టీడీపీ నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకొనేలా అవగాహన ల్పించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప ఎంపీపీ రావిపాటి మధుబాబు, నాయకులు గంగారామ్ ఖాశిం, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు మాబూ సుభానీ, రావిపాటి సైదారావు పాల్గొన్నారు.

విజయసారథి సేవలు ఎనలేనవి

- ఎమ్మెల్యే యరపతినేని, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు

పిడుగురాళ్ల, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన గుబ్బా విజయసారథి ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్లో శనివారం ఆంగ్ల ఉపాధ్యాయుడు గుబ్బా విజయసారథి ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే యరపతినేని, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావులు మాట్లాడుతూ ఉపాధ్యయ వృత్తితో పాటు యూటీఎఫ్‌శాఖలో ఉమ్మడి జిల్లాలో, పల్నాడు ప్రాంతంలో కీలకంగా పనిచేశారన్నారు. విజయ సారథి సేవలు ఇక ముందూ ఉపాధ్యాయ ఉద్యమానికి ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ, పూర్వ విద్యార్థులు ఎమ్మెల్యే యరపతినేని, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, విజయ సారథిని ఘజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు విద్యార్థులు ఉద్యోగ విరమణ పొందిన సారథి మాస్టర్‌ను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.


శ్రీనివాసరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కొమ్మాలపాటి శ్రీధర్, ఎంపీ లావు, ఎమ్మెల్యేలు ఆంజనేయులు, బ్రహ్మారెడ్డి, సాయి సుధాకర్ తదితరులు

శ్రీనివాసరావుకు ఘన నివాళులు

పెదకూరపాడు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సోదరుడు శ్రీనివాసరావు సంస్మరణ సభను శనివారం పెదకూరపాడులోని కల్యాణమండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు చిత్రపటం వద్ద ఆయన సోదరడు కొమ్మాలపాటి శ్రీధర్, ఆయన కుమారుడు సాయి సుధాకర్, ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, వినుకొండ, మాచర్ల, నరసరావుపేట ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, జూలకంటి బ్రహ్మారెడ్డి, చదలవాడ అరవిందబాబు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మక్కెన మల్లికార్జునరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు వెన్నా సాంబశివారెడ్డి, కోడెల శివరామ్, డాక్టర్ కే. వెంకటేశ్వరరావు, ఉమ్మడి జిలాల టీడీపీ నేతలు శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్య భద్రత

క్రోసూరు, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్య భద్రత లభించినట్లేనని మలేరియా శాఖ అడిషనల్ డైరెక్టర్ వీర్రాజు అన్నారు. శనివారం మండలంలోని దొడ్లేరుగ్రామంలో ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరిగి సీజనల్ వ్యాధుల నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శ్యామ్‌సన్, వైద్య ఆరోగ్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


అమరనేని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

వెంకటరత్నం మృతి తీరని లోటు

పిడుగురాళ్ల, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): వ్యాపారవేత్తగానే కాక, టీడీపీలోను సీనియర్ నేతగా అమరనేని వెంకటరత్నం సుపరిచితులని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం అమరనేని వెంకట రత్నం చౌదరి పెదకర్మ సందర్భంగా పిడుగురాళ్లలో ఆయన నివాసంలో ఎమ్మెల్యే యరపతినేనితో పాటు పలువురు ప్రముఖులు వెంకటరత్నం చిత్రపటానికి పూలమాలలువేసి నివాలులర్పించారు.



అచ్చంపేట బ్లూబెల్ హైస్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, టీచర్లు వరద బాధితుల సహాయార్థం రూ.75 వేలు చెక్కును సీఎం చంద్రబాబు నాయుడుకు శుక్రవారం అందించారు. కార్యక్రమంలో బ్లూబెల్ హెచ్ఎం వై.మేరీ శ్రీలత, స్థానిక నేతలు పాల్గొన్నారు. - **అచ్చంపేట, (ఆంధ్రజ్యోతి)**

అమరేశ్వరుని హుండీ ఆదాయం రూ. 23.85 లక్షలు

అమరావతి, అక్టోబరు 26: అమరావతిలోని అమరేశ్వరాలయంలో శనివారం ఆలయ అధికారులు హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 3 నెలల 28 రోజులకు గాను హుండీల ద్వారా రూ.21.88 లక్షలు, అన్నదాన హుండీ ద్వారా రూ.1.96 లక్షలు, ఆదాయం వచ్చినట్లు దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి కే.సునీల్‌కుమార్ తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో పెదకూరపాడు గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి ఈ.సత్యనారాయణరెడ్డి, నరసరావుపేట, గుంటూరు, విజయవాడకు చెందిన సేవాబృందాలు, సిబ్బంది పాల్గొన్నారు.

మంచికల్లు రహదారి పనులు ప్రారంభం

- మరమ్మతులకు రూ.50 లక్షలు కేటాయింపు

రెంటచింతల,అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రత్యేక చొరవతో మంచికల్లు రహదారి మరమ్మతు పనులను శనివారం ప్రారంభించినట్లు సర్పంచ్ గోగుల పుల్లారెడ్డి, టీడీపీ సీనియర్ నేత వెంకట్రామిరెడ్డిలు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అడ్డరోడ్డు నుంచి మంచికల్లు గ్రామం వరకు 3.3 కి.మీ ఉంటుందని, ఈ పనులు కోసం రూ.50 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. రహదారి వెడల్పు 12 అడుగులు వుంటుందన్నారు. వారం రోజుల్లోపు పనులు పూర్తవుతాయని వివరించారు.



యువశక్తి ఒత్తిడితో.. అంతం

- పని ఒత్తిడి తాళలేక ఉద్యోగి ఆత్మహత్యాయత్నం
- కళాశాలల్లో పెరుగుతున్న ఆత్మహత్యలు
- అప్పుల బాధ తాళలేక కుటుంబం బలవన్మరణం
- వ్యసనాలు వీడలేక పదహారేళ్లకే ఉరి

ఇటీవల కాలంలో తరచూ ఎక్కడ చూసినా ఇవే సంఘటనలు. క్షణికావేశానికి, చిన్నపాటి సంఘటనకు తట్టుకోలేక అనేక మంది నిండు నూరేళ్ల జీవితాన్ని మధ్యలోనే అంతం చేసుకుంటున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఇటీవల ఈ ఆత్మహత్యల పరంపర మరీ అధికమవుతుంది.. ఇదేదో ఒక వర్గానికే సంబంధించిగా ఉండటం లేదు.. ఉన్నత వర్గాల నుండి విద్యావంతుల నుండి నిరుపేద వరకు అనేక మంది ఈ దారిలో పయనిస్తున్నారు.. అందునా 14 నుండి 35 ఏళ్ల లోపు యువ శక్తి ఇందులో ఎక్కువగా ఉంటుంది.

ఆత్మహత్యకు కారణాలు ఇవే..!

- ఒంటరితనం, ఆరోగ్య సమస్యలు.
- నీతి బాహ్య ప్రవర్తన
- స్థాయికి మించి ఆశలు, లక్ష్యాలు
- పరిధులు దాటిన ఊహలు
- ఉన్నతాధికారుల ఒత్తిళ్లు, కిందిస్థాయి సిబ్బంది సహకార లోపం
- చాలీ చాలని జీతాలు, ఆర్థిక సమస్యలు
- అవసరాలు తీరకపోవడం

ఇవి సంకేతాలు...!

- గుండె వేగంగా కొట్టుకోవడం
- రక్తపోటులో తీవ్ర హెచ్చుతగ్గులు రావడం
- తీవ్రమైన తలపోటు
- భరించలేని విసుగు
- ఏకాగ్రత లోపించడం, జ్ఞాపకశక్తి తగ్గుదల
- మత్తుపదార్థాలకు బానిస కావడం

నియంత్రిద్దాం... హాయిగా జీవిద్దాం

- మితిమీరిన కోరికలు, అవసరాలు తగ్గించుకోవాలి.
- స్థాయికి మించి అంచనాలు వేసుకోవడం మానాలి
- ప్రతికూల ఆలోచనలను, పరిస్థితులను అనుకూలంగా మార్చుకోవాలి
- జరిగిన సంఘటనను పదేపదే ఆలోచించడం మానుకోవాలి
- వాస్తవాన్ని గుర్తించి పరాజయం అంగీకరించే స్వభావం పెంచుకోవాలి
- యోగా ధ్యానం వంటివి చేయాలి
- భావాలను ఆలోచనలను కుటుంబ సభ్యులతో పంచుకోవాలి

నరసరావుపేట, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి) : ఈ ఏడాది ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో భారీ సంఖ్యలోనే ఆత్మహత్యల ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇందులో చిన్నా పెద్దా అన్ని వర్గాల వారూ ఉన్నారు. వాస్తవానికి ప్రాణం తీసుకునేంత సమస్య వీరు ఎదుర్కొంటున్నారా అంటే అదీ కాదు. ప్రతి చిన్న సమస్యను బూతద్దంలో చూస్తూ సమస్య పరిష్కరించుకోలేక జీవితాన్ని తుంచేసుకుంటున్నారు. ఒక్క క్షణం ఆగి ప్రశాంతంగా ఆలోచిస్తే ఒత్తిడిని తగ్గించుకోవడంతో పాటు నిండు జీవితాన్ని ఆస్వాదించవచ్చు. ఈ విషయాన్ని మనో వికాస మార్గదర్శకులు, మనస్తత్వ నిపుణులు పదే పదే చెప్తున్నారు.

ఆధునిక సమాజంలో కాలంతో పోటీ పడుతూ పరిగెడుతున్న ప్రతి ఒక్కరికీ ఏదో ఒక సమస్య ఎవర్ని కదలించినా ఒకే మాట. అదే సమస్య ఒత్తిడి, విద్య, ఉద్యోగం, ఆర్థిక పరిస్థితి, కుటుంబ విషయాలు, పరువు ప్రతిష్టలు ఇలా ఏదో ఒక సమస్య. ఒకటేమిటంటే నిద్ర లేచింది మొదలు, మళ్లీ పడకపైకి చేరే వరకు ప్రతి అడుగులోనూ ఏదో ఒక సమస్య. యాంత్రిక జీవితంలో ఈ సమస్యలే ఒత్తిడిగా మారుతున్నాయి. ఆ ఒత్తిడిని తట్టుకోలేక ఎందరో వారి జీవితాలను బలి తీసుకుంటున్నారు.

మరణం పరిష్కారం కాదు..

జీవితం అన్నాక ఒడిదుడుకులు సహజం. కుటుంబ సమస్యలకు తోడు ఉద్యోగంలోనూ ఎన్నో ఒత్తిళ్లు ఉంటాయి. లక్ష్యాల పేరుతో ఉన్నతాధికారుల ఒత్తిళ్లు ఉంటాయి. కింది స్థాయి ఉద్యోగుల సహకారం లభించదు. ఇవి ఉద్యోగుల కష్టాలు. రైతుకు వేరే కష్టాలు, వృత్తిదారునికి మరో కష్టం. ఇలా అందరికీ కష్టాలు ఉంటాయి. సమస్యలకు పరిష్కారాలు వెతకాలే కానీ వాటి నుండి తప్పించుకోవడానికి ఆత్మహత్య చేసుకోవాలనుకోవడం మంచి పద్ధతి కాదు.

ఉమ్మడి కుటుంబాల తగ్గుదలే కారణం

ఆధునికత పేరుతో పాశ్చాత్య సంస్కృతి వ్యామోహంలో ఉమ్మడి కుటుంబాలను దూరం చేసుకోవడం కూడా ఈ బలవన్మరణాలకు ఒక కారణం అవుతోందని అంటున్నారు మానసిక వికాస నిపుణులు డాక్టర్ ఉమాజ్యోతి. కష్టసుఖాల్ని పంచుకోవడానికి పెద్దలు లేక పోవడం, చిన్న వారితో వాటిని పంచుకోలేక అనేక మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఆకర్షణకు ప్రేమకు తేడా తెలియని ఆవేశం, పోటీ ప్రపంచంలో పరుగెత్తలేని నెమ్మదితనం యువతను ఒత్తిడికి గురిచేస్తున్నాయన్నారు.

మార్కులు ర్యాంకులే జీవితం కాదు

నేటి యువతను పట్టి పీడిస్తున్న అనేక రుగ్మతల్లో మార్కులు, ర్యాంకుల రుగ్మత ఒకటిగా ఉంటుందని పలువురు మేధావులు పేర్కొంటున్నారు. చదువు ర్యాంకులే జీవితం కాదన్న సత్యాన్ని అందరూ గ్రహించాలని పెద్దలు చెబుతున్నారన్నారు. ర్యాంకులు, మార్కుల కోసం జీవితాన్ని వద్దనుకుంటే సాధించేదేమీ ఉండదన్నారు. ఎంత ఖర్చు చేసినా, ఏం చేసినా తిరిగి రానిది ప్రాణం ఒక్కటే అన్న విషయం గుర్తించాలంటున్నారు.



● కౌన్సిలింగ్ కేంద్రాలను సంప్రదించాలి



చిన్న చిన్న కారణాలతో ఆత్మహత్యలు చేసుకునే సంఖ్య రోజుకు పెరుగుతుంది. ఇది బాధాకరం. యాంత్రిక జీవితంలో ఎదురవుతున్న పోటీని తట్టుకోలేక చాలామంది ఈ నిర్ణయం తీసుకుంటున్నారు. ఖాళీ సమయాల్లో వచ్చే ఆలోచనలు కూడా ఆత్మహత్యలును ప్రేరేపిస్తున్నాయి. స్మార్ట్ ఫోన్ కాకుండా ఇతర వ్యాపకాలను అలవాటు చేసుకోవాలి. వ్యాయామం, వాకింగ్, ప్రయాణాలను అలవాటు చేసుకోవాలి. సమస్య వచ్చినపుడు సన్నిహితుల వద్ద ప్రస్తావించుకుని పరిష్కరించుకోవాలి. ఆత్మహత్య ఆలోచన వచ్చినప్పుడు కౌన్సెలింగ్ కేంద్రాలను సంప్రదించాలి.

డాక్టర్ ఐవీఎల్ నరసింహరావు,సైకియాట్రిస్ట్, గుంటూరు



● 'టెలి మానస్'కు విస్తృత ప్రచారాన్ని కల్పించాలి



ఆత్మహత్యల నివారణకు మంగళగిరి వద్ద ఏర్పాటు చేసిన 'టెలి మానస్' విస్తృత ప్రచారాన్ని కల్పించాలి. ప్రభుత్వం తీసుకొచ్చిన 144 16 టోల్ ఫ్రీ నెంబర్‌ను అన్ని విద్యాసంస్థలు, ఇతర సెంటర్ల వద్ద ప్రదర్శించాలి. ఆత్మహత్య ఆలోచన వచ్చిన వ్పుడు ఈ నెంబరుకు ఫోన్ చేస్తే వారు ఫోన్లోనే కౌన్సెలింగ్ ఇచ్చి ఆ ప్రయత్నాన్ని విరమిం చేలా కృషి చేస్తున్నారు. మిగిలిన రాష్ట్రాల్లో ఈ సెంటర్ల వల్ల మంచి ఫలితాలు కనిపిస్తు న్నాయి. రాష్ట్రంలో కూడా ఈ సెంటర్‌కు నిధులు కేటాయించి, విస్తృత ప్రచారం కల్పించాలి. అంతేగాక ప్రతి కళాశాలలో చిన్నపాటి కౌన్సెలింగ్ సెంటరు లేని పక్షంలో కనీసం మానసిక నిపుణుని ఏర్పాటు చేయాలి.

డాక్టర్ వీ వెంకట రమణ మానసిక వైద్య నిపుణుడు, జీజీ హెచ్ అండ్ అసిస్టెంట్ ప్రొఫెసర్, జీఎమ్‌సీ



పంచారామాలకు ప్రత్యేక బస్సులు

- త్రిశైవ క్షేత్రాలకూ స్పెషల్ సర్వీసులు
- 2 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి



గుంటూరు, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆర్టీసీ పంచారామాలకు ప్రత్యేక బస్సులను సిద్ధం చేసింది. త్రిశైవ క్షేత్రాలకు కూడా స్పెషల్ సర్వీసులను ఏర్పాటు చేశారు. ఆయా సర్వీసులు నవంబరు 2 నుంచి భక్తులకు అందుబాటులోకి వస్తాయని జిల్లా ప్రజా రవాణాధికారి(డీపీటీవో) ఎమ్ రవికాంత్ తెలిపారు. పంచారామాలైన సామర్లకోట, ద్రాక్షారామం, పాలకొల్లు, భీమవరం, అమరావతికి, త్రిశైవక్షేత్రాలైన యాగంటి, మహానంది, శ్రీశైలంలను ఒకే రోజులో దర్శించుకునేలా ప్రతి శని, ఆదివారాల్లో రాత్రి బస్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గుంటూరు-1, 2 డిపోలతో పాటు మంగళగిరి, తెనాలి, పొన్నూరు డిపోల నుంచి ప్రత్యేక బస్సులను సిద్ధం చేశామన్నారు. అలానే అయ్యప్ప స్వాముల కోసం కూడా అద్దె ప్రాతిపదికను ఇచ్చేందుకు బస్సులను సిద్ధం చేశామన్నారు. శబరిమల యాత్రకు ఆరు రోజులు, 8, 12 రోజుల టూర్ ప్యాకేజీలు ఉన్నాయన్నారు.

పంచారామాల టిక్కెట్ ధరలు ఒక్కొక్కరికి..

బస్టాండ్	ఎక్స్‌ప్రెస్	అల్ట్రా డీలక్స్	సూపర్ లగ్జరీ	ఫోన్‌నెంబర్
గుంటూరు నుంచి	870	1110	1160	9959225420/21
తెనాలి నుంచి	960	1220	1270	9959225422
మంగళగిరి నుంచి	860	1090	1140	9959225424
పొన్నూరు నుంచి	950	1200	1250	9959225267

త్రి శైవక్షేత్రాల దర్శనం కోసం..

బస్టాండ్	ఎక్స్‌ప్రెస్	అల్ట్రా డీలక్స్	సూపర్ లగ్జరీ	డిపోమేనేజర్
గుంటూరు నుంచి	1080	1380	1440	9959225420/21
తెనాలి నుంచి	1160	1480	1540	9959225422
మంగళగిరి నుంచి	1140	1450	1510	9959225424
పొన్నూరు నుంచి	1160	1480	1540	9959225267

బతికుండగానే చంపేశాడు

(5వ పేజీ తరువాయి)

రౌడీషీటర్ కోసం కానిస్టేబుల్ బరితెగింపు

చనిపోయిన వైసీపీ నేత డెత్ సర్టిఫికెట్ రౌడీషీటర్‌కు కేటాయింపు

బాంబుల కేసులు ఉన్నాయి. గుంటూరు పట్టాభిపురం పోలీస్‌స్టేషన్‌లో పాదర్తి రమేష్‌పై ఏ ప్లస్ కేటగిరి రౌడీషీట్ ఉంది. ఈ కేసులు గుంటూరు కోర్టులో విచారణలో ఉన్నాయి. సోదరుడు మధు హత్య అనంతరం రమేష్ గుంటూరు నుంచి దాచేపల్లి మండలం గామాలపాడుకు మకాం మార్చాడు. దీంతో పోలీసులు రౌడీషీట్‌ను గురజాల డీఎస్పీకి బదిలీ చేశారు. ఆ తర్వాత నుంచి అతడు ఎక్కడ ఉంటున్నది ప్రశ్నార్థకంగా మారింది.

వైసీపీ నేత పాదర్తి మృతిని అనుకూలంగా మార్చుకున్న రౌడీషీటర్

గుంటూరుకు చెందిన వైసీపీ నేత పాదర్తి రమేష్‌గాంధీ గత కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేటర్‌గా విజయం సాధించారు. మేయర్ పీఠం రేసులో ఉన్న తరుణంలో ఆయన మృతి చెందారు. దీనిని రౌడీషీటర్ పాదర్తి రమేష్ పట్టాభిపురం కోర్టు కానిస్టేబుల్ రాజుతో తనకు అనుకూలంగా మార్చుకున్నాడు. పాదర్తి రమేష్‌గాంధీ డెత్ సర్టిఫికెట్‌ను తీసుకువచ్చి రౌడీషీటర్ పాదర్తి రమేష్ చనిపోయినట్లుగా గుంటూరులోని వివిధ కోర్టుల్లో కానిస్టేబుల్ సమర్పించాడు. దీనితో రౌడీషీటర్ పాదర్తి రమేష్‌పై ఉన్న కేసులన్నింటిని కోర్టు రద్దు చేసింది. అప్పటి పట్టాభిపురం ఎస్ఐ విజయ్‌కుమార్ ఆ డెత్ సర్టిఫికెట్‌ను ధ్రువీకరిస్తూ సంతకం చేసినట్లుగా ఎస్ఐ సంతకాన్ని కానిస్టేబుల్ ఫోర్జరీ చేసి కోర్టుకు సమర్పించినట్లు తెలిసింది.

కానిస్టేబుల్‌కు పోలీస్ శాఖ అండదండలు

నేరస్తులకు కోర్టులో శిక్ష పడే విధంగా వ్యవహరించాల్సిన కానిస్టేబుల్ రౌడీషీటర్‌కు అనుకూలంగా చేసిన వ్యవహారం పోలీస్ శాఖలో కలకలం రేపుతుంది. కానిస్టేబుల్ ఇంతగా బరితెగించిన ఘటనపై పోలీస్ అధికారులు ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం కూడా పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారింది. సదరు కానిస్టేబుల్‌ను వేరే స్టేషన్‌కు బదిలీ చేసినట్లు తెలుస్తోంది. పోలీస్ శాఖను, న్యాయ వ్యవస్థను తప్పుదారి పట్టించి తీవ్రమైన నేరాలకు పాల్పడిన కానిస్టేబుల్‌పై పోలీసు ఉన్నతాధికారులు మిన్నకుండటంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

వివాహిత సంబంధం పెట్టుకున్న కానిస్టేబుల్‌పై చర్యలు నిల్

గుంటూరు ఏటిఅగ్రహారం నాలుగో లైన్‌లో ఓ పెయింటర్ భార్యతో నగరంపాలెం కానిస్టేబుల్ కిరణ్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఒకరోజు కానిస్టేబుల్ తన భార్యతో ఉండగా పెయింటర్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీంతో సదరు కానిస్టేబుల్ పెయింటర్‌ను బెదిరించడంతో ఊరు వదిలి పారిపోయారు వారం రోజులు అనంతరం హైదరాబాదులో ఉన్న తన కుటుంబసభ్యుల సహకారంతో పెయింటర్ నగరంపాలెం పోలీస్‌స్టేషన్లో కానిస్టేబుల్‌పై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. కానిస్టేబుల్‌పై కేసు నమోదైనా పోలీసు అధికారులు ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదు.

వర్సిటీలో ముగిసిన ఎన్ఐఆర్ఎఫ్ కమిటీ పర్యటన



వీసీ ఆచార్య గంగాధరరావుతో భేటీ అయిన కమిటీ సభ్యులు

పెదకాకాని, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఎన్ఐఆర్ఎఫ్ ఎక్స్పర్ట్ కమిటీ పర్యటన శనివారంతో ముగిసింది. ఐక్యూఏసీ, లైబ్రరీ, హెర్బల్ గార్డెన్, బొటానికల్ గార్డెన్, ఇంక్యుబేషన్ సెంటర్, వెజిటబుల్ గార్డెన్లను కమిటీ సభ్యులు సందర్శించారు. ఐక్యూఏసీ, నాక్ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు పొందేందుకు ఇచ్చిన నివేదికలను పరిశీలించారు. అధ్యాపకులు పరిశోధకులతో ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనల వైపు అడుగులు వేయాలని సూచించారు. శాస్త్ర సాంకేతిక రంగాల వైపు విద్యార్థులను పయనింపచేయాలని అందుకు అనుగుణంగా దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల ప్రవేశాలతో పాటు వారికి ఉద్యోగ అవకాశాల కల్పనపై పరిశీలన చేయాలన్నారు. ఉపకులపతి ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆచార్య రత్నషీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణసత్య, ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ గోపీకృష్ణ, డాక్టర్ చంద్రమౌళి, ర్యాంకుల విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ రవి తదితరులు కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు.



యువజనోత్సవ సభలో మాట్లాడుతున్న సినీ హీరో సోహైల్





లక్ష్యంపై దృష్టి పెట్టండి

పెదకాకాని, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): జీవితంలో గెలుపోటములు సహజం.. విజయాన్ని సాధించే క్రమంలో తప్పుదుదారులు వెతకొద్దు.. లక్ష సాధన దిశగా దృష్టి సారించాలి.. అని సినీ హీరో సోహైల్ తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా మూడు రోజులుగా జరుగుతున్న అంతర్ కళాశాలల యువజనోత్సవాలు శనివారంతో ముగిశాయి. ముగింపు వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజంలో మంచివారు కొంతమంది మాత్రమే ఉన్నారన్నారు. ఎదిగే వారిని తొక్కేసే రోజుల్లో మనం జీవిస్తున్నామన్నారు. సమాజంలో మంచిని బతికించాలన్నారు. తోటి వారిని ఇబ్బంది పెట్టకుండా విద్యార్థులు నడుచుకోవాలన్నారు.

యువజనోత్సవంలో సినీహీరో సోహైల్

ముగింపు సభలో విద్యార్థులతో సందడి చేసిన శ్రీసత్య

బిగ్‌బాస్ ఫేమ్ శ్రీసత్య మాట్లాడుతూ చేదు అనుభవాలు ఎదురైనా వాటిని తట్టుకుని నిలబడాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చన్నారు.



రన్నర్‌గా నిలిచిన యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలకు ట్రోఫీని అందజేస్తున్న నిర్వాహకులు

యువజనోత్సవాల ఓవర్ ఆల్ చాంపియన్‌గా గుంటూరులోని హిందూ కళాశాల నిలిచింది. రన్నర్ స్థానాన్ని యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల సొంతం చేసుకుంది. చివరి రోజు ఫోక్, ట్రైబల్ డాన్స్‌లతో విద్యార్థులు అలరించారు. విచిత్ర వేషధారణలతో విద్యార్థుల చేసిన ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో వీసీ ఆచార్య గంగాధర రావు, రెక్టర్ ఆచార్య కె.రత్నషీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, యువజనోత్సవాల కో ఆర్డినేటర్ ఆచార్య ఎస్ మురళీమోహన్, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఆచార్య పి.జాన్సన్, సైన్స్ ఆర్ట్స్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.వీరయ్య, ఆచార్య స్వరూపరాణి, ఆచార్య కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఓవరాల్ చాంపియన్ హిందూ కళాశాల



యువజనోత్సవ సభలో మాట్లాడుతున్న బిగ్‌బాస్ ఫేమ్ శ్రీసత్య





పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

మండల ఇన్‌చార్జి ఆర్ఐగా జయరాజు

యడ్లపాడు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల ఇన్‌చార్జి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా ఎం జయరాజు నియమితులయ్యారు. మండలంలోని సొలస వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు ఆర్ఐగా అదనపు బాధ్యతలు కేటాయించారు. ఆర్ఐగా పనిచేస్తున్న మంజుల చక్రవర్తి ఇటీవల గుంటూరుకు బదిలీ అయ్యారు. దీనితో వీఆర్వో జయరాజుకు ఇన్‌చార్జి ఆర్ఐగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ తహసీల్దార్ జయశ్రీ ఉత్తర్వులు జారీచేశారు.

పట్టణ ఎస్ఐగా సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ



వినుకొండటౌన్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): వినుకొండ పట్టణ ఎస్ఐగా ఎం సత్యనారాయణ శనివారం విధుల్లో చేరారు. ఆయన గతంలో వెల్దుర్తిలో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా వినుకొండకు వచ్చారు. ఆయనకు స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

విశ్వతేజ నూలు పరిశ్రమకు రెడ్‌క్రాస్ సొసైటీ అవార్డు



కలెక్టర్ నాగలక్ష్మి, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ రవిల నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న మిల్లు డైరెక్టర్ సీతయ్య,

యడ్లపాడు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బోయపాలెంలో గల విశ్వతేజ నూలు పరిశ్రమకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రెగ్యులర్ బ్లడ్ డోనార్ అవార్డు లభించింది. పదేళ్లుగా మిల్లు యాజమాన్యం క్రమం తప్పకుండా బ్లడ్ క్యాంపులు నిర్వహిస్తూ రక్తదానం చేస్తున్నందుకు గాను ఈ అవార్డు దక్కింది. శనివారం గుంటూరులోని భారతీయ విద్యాభవన్ పాఠశాల ఆడిటోరియంలో అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మిల్లు టెక్నికల్ డైరెక్టర్ ఘంటా సీతయ్య, హెచ్‌ఆర్ మేనేజర్ రమణమూర్తిలు గుంటూరుజిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ వడ్లమాని రవిల చేతుల మీదుగా జ్ఞాపికను, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పి.రామచంద్రరాజు, కోశాదికారి ఎ.రవిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పురుగు మందుల దుకాణాల్లో ఏవో తనిఖీలు

రొంపిచర్ల, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లోని పురుగుమందుల దుకాణాల్లో ఏవో శివలలిత శనివారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్‌లు, ఇన్‌వాయిస్‌లను పరిశీలించారు. ఎరువులు, పురుగు మందులు ఎక్కువ ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రసీదులు లేకుండా ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేయవద్దని రైతులకు సూచించారు.

గ్రేడుల వారీగా పంచాయతీ కార్యదర్శుల నియామకం

రొంపిచర్ల, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాలకు గ్రేడ్‌ల వారీగా పంచాయతీలకు కార్యదర్శులను నియమించారు. గ్రేడ్-1 విభాగంలో అన్నవరం, బుచ్చిపాపన్నపాలెం, గోగులపాడు, మాచవరం, రొంపిచర్ల, తురుమెళ్ళ, విప్పర్ల ఉన్నాయి. గ్రేడ్-2 విభాగంలో కొత్తపల్లి, సంతగుడిపాడు ఉన్నాయి. గ్రేడ్-4 విభాగంలో విప్పర్లపల్లి ఉంది. గ్రేడ్-4 అడిషనల్ విభాగంలో ఆరేపల్లి, రెడ్డిపా లెం, వడ్లమూడివారిపాలెం, గ్రేడ్-5 విభాగంలో వీరవట్నం, తుంగ పాడు, సుబ్బయ్యపాలెం, పరగటిచర్ల, నలగార్లపాడు, ముత్తనపల్లి, మునమాక, కొనకంచివారిపాలెం, కర్లకుంట, ఎడ్వర్డుపేట, దాసరిపాలెం, చాకలికుంట, అచ్చయ్యపాలెం, అన్నవరప్పాడు గ్రామాలు ఉన్నాయి.

కనపర్రులో రెవెన్యూ గ్రామ సభ

నాదెండ్ల, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి) : మండలంలోని కనపర్రు గ్రామంలో శనివారం రెవెన్యూ గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా భూసమస్యలకు సంబంధించి 29 అర్జీలను అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఏవీ రమణ, డిప్యూటీ తహసీల్దార్ ధనలక్ష్మి, సర్వేయర్ రాంబాబు, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

సంస్థాగత నిర్మాణం, కార్యకర్తల సంక్షేమమే పార్టీ బలం

- టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న ఎమ్మెల్యే పుల్లారావు
- పలు చోట్ల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు



ఎమ్మెల్యే అరవిందబాబుకు శాశ్వత సభ్యత్వానికి నగదు చెల్లిస్తున్న పులుకూరి జగ్గయ్య, తదితరులు

చిలకలూరిపేట అర్బన్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): దేశంలోనే వేరే రాజకీయ పార్టీకి లేని రీతిలో ఉన్న సంస్థాగత నిర్మాణం, కార్యకర్తల సంక్షేమంలోనే తెలుగుదేశం పార్టీ బలమంతా ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పార్టీ అధ్యక్షుడి నుంచి క్షేత్రస్థాయి కార్యకర్త వరకు చూపే క్రమశిక్షణ, నిబద్ధత, కట్టుబాటు అదనపు బలాలు అని ఆయన అన్నారు. సభ్యత్వ నమోదు కమిటీలు, రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక వరకు అన్నింట క్రమశిక్షణ కన్పిస్తుందన్నారు. పట్టణంలోని 9వ వార్డులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ప్రత్తిపాటి ప్రారంభించారు. కార్యకర్తల సమక్షంలో ఆన్‌లైన్‌లో లక్ష రూపాయలు చెల్లించి పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి పార్టీ సభ్యత్వ కార్యక్రమానికి ఒక ప్రత్యేకత ఉందని, వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి గతంలో ఉన్న రెండు లక్షలు ఉన్న ప్రమాద బీమాను రూ.5 లక్షలకు పెంచారన్నారు. అంత్యక్రియలకు రూ.10వేలు అందించనున్నారని తెలిపారు. దేశంలోనే రాజకీయ పార్టీల్లో కార్యకర్తల సంక్షేమం కోసం బీమా సౌకర్యం కల్పిస్తున్న ఏకైక పార్టీ టీడీపీ అని తెలిపారు. పార్టీ సభ్యత్వంతో పాటు అర్హులైన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదు చేసుకొని ఆలపాటిని గెలిపించేందుకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● పట్టణంలోని 19వ వార్డు పరిధిలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్, కార్యదర్శి మద్దమాల రవిల ఆధ్వర్యంలో ప్రారంభమైంది. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు పాల్గొన్నారు. కుక్కపల్లివారిపాలెంలో మండల అధ్యక్షుడు జె.మదన్‌మోహన్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు నిర్వహించారు.

● యడ్లపాడు, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): టీడీపీ మండల అధ్యక్షుడు కామినేని సాయిబాబు బోయపాలెం పార్వతీదేవి ఆలయంలో పూజలు నిర్వహించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు రాజమహ్మద్, ఉపాధ్యక్షుడు బద్దుల నరసయ్య, నాయకులు షేక్ బుడే, దరియావలి, మల్లెల శంకర్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● నాదెండ్ల, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలో టీడీపీ సభ్యత్వ నమోదును ఆ పార్టీ నాయకులు శనివారం ప్రారంభించారు. కనపర్రు గ్రామానికి చెందిన పలువురు నాయకులకు మండల అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వాన్ని నమోదు చేశారు. కార్యక్రమంలో నాయకులు పూదోట జయ ప్రసాదు, సింగయ్య, ఖాజా మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



వినుకొండలో పార్టీ సభ్యత్వాన్ని చూపుతున్న స్థానిక నాయకులు

సభ్యత్వ నమోదును ప్రారంభించిన ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట టౌన్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శనివారం ప్రారంభించారు. సభ్యత్వ నమోదులో భాగంగా టీడీపీ శ్రేణులు ఎమ్మెల్యే చేతుల మీదగా సభ్యత్వాన్ని తీసుకున్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని, కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండాలని, సభ్యత్వాన్ని ప్రారంభించిన్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవిందబాబు, రొంపిచర్ల మండల అధ్యక్షుడు పులుకూరి జగ్గయ్య, శాఖమూరి రామ్మూర్తి రూ.లక్ష చొప్పున చెల్లించి శాశ్వత సభ్యత్వం పొందారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో

వినుకొండ, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక టీడీపీ కార్యాలయంలో, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ ఆయూబ్ ఖాన్ అధ్యక్షతన, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి షమీమ్ ఖాన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సభ్యత్వాన్ని తీసుకున్నారు. అనంతరం షమీమ్ ఖాన్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో పార్టీ క్యాడర్ రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో పత్తి పూర్ణ, జానీ బాష, పీవీ సురేష్ బాబు, గట్టుపల్లి శ్రీనివాసరావు, గోల్డు కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

మెప్మా బజారు ప్రారంభం

నరసరావుపేట టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : స్థానిక గాంధీపార్కు వద్ద ఏర్పాటు చేసిన మెప్మా బజారును ముఖ్యఅతిథిఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శనివారం ప్రారంభించారు. మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తుల ప్రదర్శనతో పాటు విక్రయాలు జరిగాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మహిళా జీవనోపాధిని ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల నుంచి స్వయం సహాయక సంఘాల సభ్యులు మెప్మా బజారులోని స్టాల్స్‌లో పచ్చళ్ళు, కారంపొడులు, జొన్న, గోధుమ, రాగి పిండి ఉత్పత్తులు, 1 గ్రామ్ గోల్డ్, మట్టి ప్రమీదలు, ఫినాయిల్ అమ్మకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంత్‌రావు, పట్టణ సమైఖ్య అధ్యక్షులు, మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక యువకుడి ఆత్మహత్య

ఇర్లపాడు(శావల్యాపురం), అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధను తాళలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఇర్లపాడులో శనివారం ఉదయం జరిగింది. ఎస్ఐ లేళ్ల లోకేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం ఇర్లపాడు ఎస్సీకాలనీకి చెందిన మందా భూషణం(29) వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామంలో కొంతమంది దగ్గర ఇటీవల అప్పులు తీసుకున్నాడు. అప్పులను తీర్చలేక మనస్తాపానికి గురైన భూషణం శనివారం ఉదయాన్నే ఇంటి పక్కన ఉన్న బాత్రూంలోకి వెళ్లి ఉరి వేసుకున్నాడు. భూషణం ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చి కుటుంబసభ్యులు వెళ్లి చూసేసరికి ఉరివేసుకొని మృతి చెంది ఉన్నాడు. స్థానికుల సమాచారం మేరకు ఎస్ఐ లోకేశ్వరరావు ఘటన స్థలానికి చేరుకొని వివరాలను నమోదు చేసుకున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. తండ్రి సాల్మన్ ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పురుగుమందు తాగి ఆత్మహత్య

నాదెండ్ల, అక్టోబరు 26: మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన గొట్టిపాటి వెంకట మోహనరావు(42) అనే వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆ వ్యక్తి పొలం సాగు చేసినా కలిసి రాకపోవటంతో అప్పుల పాలయ్యాడు. అప్పు ఇచ్చిన వారు రెండు రోజులుగా ఇంటికి వచ్చి ఒత్తిడి చేయటంతో శుక్రవారం సాయంత్రం పురుగు మందు తాగాడు. కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం నరసరావుపేటకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం గుంటూరులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు నాదెండ్ల పోలీసులు కేసు నమోదు చేశారు.

కోతుల దాడులతో ప్రజలు బెంబేలు



ఇంటి పైకప్పును కదిలిస్తున్న కోతులు

ఈపూరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కోతుల దాడులతో గ్రామాల్లోని ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఎటు నుంచి ఏ కోతి వచ్చి గాయపరుస్తుందోనని భయాందోళన చెందుతున్నారు. మండలంలోని అడవికి దగ్గరలోని గ్రామాల్లో కోతుల దాడులు మరీ ఎక్కువైయ్యాయి. పట్టణాల్లో పట్టుకున్న కోతులను అడవిలో, కాలువ కట్టలపై విడిచి వెళ్తుండడంతో అవి దగ్గరలోని గ్రామాల్లోకి వచ్చి నానా బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇంట్లో నుంచి బయటకు రావాలంటేనే భయపడాల్సిన పరిస్థితి. ఇంటి వద్ద కూర్చొని ఉన్నవారిపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. కూరగాయల పంటలు, వరి, మొక్కజొన్న, చెరుకు పంటలను పీకిపారేస్తున్నాయి. యర్రబాలెంలో ఆంజనేయులు అనే రైతు పశువులకు మేత వేసి వస్తుంటే కోతులు దాడి చేయడంతో సిమెంట్ రోడ్డుపై పడ్డాడు. తలకు బలమైన దెబ్బ తగలడంతో స్పృహ కోల్పోయాడు. రెండు గంటలకు స్పృహలోకి వచ్చాడు. పశువులు, పిల్లలను గాయపరుస్తున్నాయి. ఊడిజర్ల, యర్రబాలెం, ఈపూరు, అగ్నిగుండాల, కొచ్చెర్ల, బొమ్మరాజుపల్లి, కూచినపల్లి గ్రామాల్లో వందల సంఖ్యలో కోతులు గుంపులుగా పంటలు, మనుషులు, పశువులపై దాడులు చేస్తున్నాయి. అధికారులు స్పందించి కోతులను పట్టించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు నాయక్



ఈపూరు, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ఎంపీఈడీ విద్యార్థి ఎస్.సత్యనారాయణ నాయక్ రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ చుండు వెంకట్రావు శనివారం తెలిపారు. ఈ నెల 25న అచ్చంపేటలో జరిగిన రెజ్లింగ్ పోటీల్లో పల్నాడు జిల్లా తరపున పాల్గొని 74 కేజీల విభాగంలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైయ్యాడు. అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గంలో జరిగే రాష్ట్రసాయి పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణను కళాశాల కరస్పాండెంట్ అండ్ డైరెక్టర్ మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాపకులు బలరాం నాయక్, దాసు, అరవింద్, వంశీలు అభినందించారు.

కుక్కల సంతానోత్పత్తి నిర్మూలనా కేంద్రం ఏర్పాటు



వర్మికంపోస్టు, స్లాటర్ హౌస్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

వినుకొండ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) స్థానిక తిమ్మాయిపాలెం రోడ్డులోని వర్మీకంపోస్టు, స్లాటర్ హౌస్‌ను మున్సిపల్ చైర్మన్ దస్తగిరి, కమిషనర్ సుభాష్ చంద్రబోస్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ దస్తగిరి మాట్లాడుతూ త్వరలో వర్మీకంపోస్టు తయారీ కేంద్రం వద్ద మొట్ట మెదటిసారిగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు వినుకొండలో వీధి కుక్కల సంతానోత్పత్తి నిరోధక కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆదేవిధంగా పట్టణంలోని వీధుల్లో సంచరిస్తున్న ఆవులను గతంలో మున్సిపాల్టీకి తరలించామని, యజమానులు ఎవరూ రాకపోవడంతో వాటిని గుర్తింపు గల గోశాలకు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మా యిల్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులకు వ్యాసరచన పోటీలు

నరసరావుపేట లీగల్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవాల్లో భాగంగా పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు సిబ్బందికి శనివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో పర్యావరణ పరిరక్షణ విషయంలో పోలీసులకు ఎదురయ్యే సవాళ్ళు అనే అంశంపై ఈ పోటీలు నిర్వ హించారు. పరిపాలన అదనపు ఎస్పీ(ఏఎస్పీ) ఏవీ సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని ఏఆర్, ఏఎస్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్ర మాన్ని అడ్మిన్ ఆర్ఐ ఎం రాజా పర్యవేక్షించారు. ఏఎస్పీ మాట్లాడుతూ పోలీసుల సేవలు, దైనందిన విధులు, త్యాగాలను అవగాహన చేసుకోవడం, వాటిని గుర్తించడం చాలా ముఖ్యమని అన్నారు.

ఉద్యోగాలకు వాగ్దేవి డిగ్రీ విద్యార్థులు ఎంపిక



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాదు, నాగేశ్వరరావు, డైరెక్టర్లు తదితరులు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీలు 3ఐ ఇన్‌ఫోటెక్, హెచ్‌డీబీ, ఐసీసీఎస్, జీజె సొల్యూషన్స్ శనివారం స్థానిక వాగ్దేవి డిగ్రీ కళాశాలలో జాబ్ ఫెయిర్ నిర్వహించాయి. డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు 65 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు 'వాగ్దేవి' ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్రప్రసాదు తెలిపారు. కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలలో భాగంగా గ్రూప్ డిస్కషన్, జేఏఎం, హెచ్‌ఆర్ రౌండ్లు నిర్వహించి ఎంపిక చేసినట్లు చెప్పారు. ఎంపికైన విద్యార్థులు డిగ్రీ పూర్తయిన వెంటనే ఆయా ఉద్యోగాల్లో చేరతారని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్లు కట్టా రామకోటేశ్వరరావు, ఒగూరి నాగేశ్వరరావు, నూదా సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.